'పది'లమైన విజయానికి సూత్రాలు
- విద్యార్థులకు నిపుణుల సూచనలు 6
- భయం వీడి సాధన చేస్తే ఉత్తమ ఫలితాలు

చూపులు కలిసిన శుభవేళ.. 7
- మదిని దోచి.. ప్రేమలో గెలిచి..
- నేడు ప్రేమికుల దినోత్సవం

నిబంధనలకు పాతర..



- ఆకాశాన్నంటుతున్న ఫంక్షన్ హాళ్ల ధరలు..
- టెంట్‌హౌజ్ నిర్వాహకులతో సిండికేట్
- డెకరేషన్ పేరుతోనూ వసూళ్లు
- సర్వీస్ ట్యాక్స్‌ల చెల్లింపులకూ యజమానుల ఎగనామం...?

డెకరేషన్‌ల పేరుతో అడ్డగోలుగా వసూళ్లు...

ఫంక్షన్‌హాళ్లలో జరిగే వివాహ శుభకార్యాల నిర్వాహణ పూర్తిగా యజమానుల చేతుల్లోనే ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. టెంట్‌హౌజ్ సామగ్రి నుంచి మొదలుకొని పెళ్లి మండపం, డెకరేషన్ పనులు ఫంక్షన్‌హాల్ నిర్వాహకులే చేస్తున్నారు. టెంట్‌హౌజ్ నిర్వాహకులతో సిండికేట్ అయ్యే ఫంక్షన్‌హాళ్ల యజమానులు డెకరేషన్, టెబుళ్లు, కుర్చీలు, పరదాల ఏర్పాట్లలో విపరీతంగా ధరలు వసూలు చేస్తున్నారు. ఫంక్షన్ హాల్లో శుభకార్యం జరిగిందంటే చాలు వారు సూచించిన చోటనే సామగ్రి ఆర్డరు చేయాల్సి ఉంటుంది. లేని పక్షంలో ఫంక్షన్ హాల్‌ను అద్దెకు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. టెంట్ హౌజ్ నిర్వాహకులు ఇచ్చే కమీషన్‌కు తలొగ్గి వినియోగదారుల నుంచి అసలు ధరలకు మూడు రెట్లు డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఫంక్షన్ హాళ్లకు గిరాకీ పెరిగిపోయింది. పెళ్లి సమయానికి కనీసం రెండు మూడు నెలల ముందు బుక్ చేసుకుంటే కానీ ఫంక్షన్ హాల్ దొరకని పరిస్థితి. కానీ ఫంక్షన్ హాల్ యజమానులు మాత్రం నిబంధనలకు పాతరేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వీస్ టాక్స్‌లు కూడా చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు సమాచారం. ప్రత్యేక్యంగా ఫంక్షన్ హాళ్ల నిర్వాహణపై ప్రభుత్వ పరంగా ఎలాంటి అజమాయిషీ లేకపోవడంతో యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరపణలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 200 ఫంక్షన్ హాళ్ల వరకు ఉన్నాయి. జిల్లా కేంద్రంతోపాటు చుట్టు పక్కల పట్టణాలు, పరిసర ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో విరివిగా ఫంక్షన్ హాళ్లు పుట్టుకొస్తున్నాయి. వీటిలో అధిక భాగం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్‌లో పెద్దమొత్తంలో వివాహాలు జరుగుతున్నాయి.

దీంతో ఫంక్షన్ హాళ్లకు విపరీతమైన డిమాండ్ పెరిగి వినియోగదారుల నుంచి ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారు. ఇళ్లవద్ద ఫంక్షన్లు చేసేందుకు వెసులుబాటు లేని కారణంగా ప్రజలు కన్వెన్షన్లు, గార్డెన్ హాళ్లను ఆశ్రయించక తప్పని పరిస్థితి. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న యజమానులు ఫంక్షన్ హాల్ కిరాయితో పాటు టెంట్‌హౌజ్ సామగ్రి, డెకరేషన్ తదితర ఏర్పాట్లకు వినియోగదారుల నుంచి అడ్డగోలుగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు...

వివాహాది శుభకార్యాలకు అడ్డగోలుగా కిరాయిలు వసూలు చేసే ఫంక్షన్ హాళ్ల యజమానులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్న ప్రచారమూ ఉంది. ఫంక్షన్ హాల్ నిర్వహణకు అగ్ని మాపక శాఖ అనుమతులు తప్పని సరిగా ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ యజమానులు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదు. అగ్ని మాపక శాఖ నిబంధల ప్రకారం ఫంక్షన్ హాలులో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఆర్పేందుకు ఏర్పాట్లు ఉండాలి. ప్రతి ఫంక్షన్ హాలులో 15 వేల లీటర్‌ల సామర్థ్యం గల నీటి ట్యాంక్ ఏర్పాటు చేయడంతో పాటు..

-మిగతా 7లో

ముగిసిన బ్రహ్మోత్సవాలు

వైభవంగా సత్యదేవుడి రథోత్సవము...ఏకాంత సేవ



గూడెంలో స్వామి వారి రథోత్సవం ఊరేగిస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

దండేపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణస్వామి దేవస్థానంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆనందోత్సవాల మధ్య ముగిశాయి. గురువారం తెల్లవారుజామున సత్యదేవుడి ప్రధానాలయంలో స్వామి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక కుటుంబసభ్యులు గోవర్ధన రఘస్వామి, సంపత్‌స్వామి, ఆలయ వేద పండితులు దుద్దిళ్ల నారాయణశర్మ వేదమంత్రోచారణతో రథోత్సవానికి పూజలు చేసి ప్రారంభించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ప్రధానాలయం చుట్టూ తిప్పారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద ఉత్సవ విగ్రహాలతో ఆలయ అర్చకులు, సిబ్బంది నృత్యాలు చేశారు. అనంతరం ఆలయంలో రాత్రి స్వామివారికి పుష్పాభిషేకం, సత్యదేవునికి ఏకాంత సేవతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి.

బర్డ్ ఫ్లూపై అవగాహన..

చికెన్ సెంటర్లలో పాలిథిన్ కవర్ల స్వాధీనం..



నస్పూర్‌లో పాలిథిన్ కవర్లను స్వాధీనం చేసుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

నస్పూర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ గేట్ నుంచి జగదాంబ కాలనీ వరకు చికెన్ సెంటర్ల నిర్వహకులకు బర్డ్ ఫ్లూ వైరస్‌పై అధికారులు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే పాలిథిన్ కవర్లు, గ్లాసులను వినియోగిస్తున్న కిరాణ షాపులు. చికెన్ సెంటర్లు, ఒక వైన్స్‌లను తనిఖీ చేసి పాలిథిన్ కవర్లను, ప్లాస్టిక్ గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ఉదయ్, వైకుంఠం, నస్పూర్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు తనిఖీ



అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న డీసీపీ, తదితరులు

కోటపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాపన్‌పల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును గురువారం మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పక్క రాష్ట్రం నుంచి ఇటు వైపు మద్యం, డబ్బులు తరలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్‌పోస్టులోని రికార్డులను పరిశీలించారు. బర్డ్‌ఫ్లూ వ్యాధి ఉన్నందున కోళ్ల రాకపోకలపై నిఘా పెట్టాలన్నారు. అనంతరం ఎర్రాయిపేట ఇసుక క్వారీని పరిశీలించి అక్కడి నిల్వల రిజిస్టర్‌లను తనిఖీ చేసిమైనింగ్ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ రాజేందర్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలన

కోటపల్లి, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాల ఇంటర్ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని గురువారం డీఐఈవో అంజయ్య పరిశీలించారు. ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు ప్రారంభం కాగా మొదటి రోజు బాటని సబ్జెక్టుకు సంబంధించిన పరీక్ష జరుగుతుండడంతో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డీఐఈవో అక్కడి సౌకర్యాలు, పరీక్షల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

పోస్టుమార్టం చేయడంలో నిర్లక్ష్యం వీడాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : వివిధ కారణాలతో మరణిస్తున్న వారి మృతదేహాలకు పోస్టుమార్టం చేయడంలో వైద్యులు నిర్లక్ష్యం వీడనాలని కోరూతూ భారత కమ్యూనిస్టు పార్టీనాయకులు గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో భీష్మకు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు ఆసుపత్రికి వస్తుంటారని, పోస్టుమార్టం చేయడంలో ఆలస్యం చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మృతదేహం పోస్టుమార్టంకు వస్తే మరుసటిరోజు పోస్టుమార్టం చేస్తున్నారని ఇది సరైంది కాదని తెలిపారు. వెంటనే పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్య దర్శి సంకె రవి, సభ్యులు గోమాస ప్రకాష్, రంజిత్‌కుమార్, జయరావు, మోహన్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం నిర్వహణకు కృషి చేయండి



జడ్జి శ్రీనివాస్‌కు వినతి పత్రం ఇస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

గర్మిళ్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : రక్తదాన శిబిరం నిర్వహణకు కృషి చేయా లని కోరుతూ ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాస్‌కు గురువారం మైక్రో క్యాబినెట్ మెంటర్ ఫర్ బ్లడ్ డొనేషన్ క్యాంపు లయన్ వి. మధుసూదన్‌రెడ్డి వినతి పత్రం అందించారు. స్పందించిన జడ్జి ఈ నెల 15న ఉదయం 10 గంటల నుంచి కోర్టు ప్రాంగణంలో డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ చైర్మన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణకు సమ్మతించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తలసేమియా సికిల్ వ్యాధి గ్రస్తుల కోసం నిర్వహించే ఈ రక్తదాన శిబిరంలో న్యాయవాదులు, రక్తదాతలు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయ న్స్‌క్లబ్ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, రామాంజనేయులు, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది

- లక్షెట్టిపేట బాలికల గురుకులం ప్రిన్సిపాల్ రమాకళ్యాణి

లక్షెట్టిపేట, ఫిబ్రవరీ 13(ఆంధ్రజ్యోతి): పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని లక్షెట్టిపేట సాంఘీక సంక్షేమ గురుకులం ప్రిన్సిపల్ రమా కళ్యాణి అన్నారు. గురువారం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలపై అవగాహ న ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణం కాపాడాలంటే ముఖ్యంగా మొక్కలను పెంచాలని అంతే కాకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ఫ్లకార్డులతో పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్‌రావు, జేవిపికే శ్రీలత, ఎకో క్లబ్ ఇన్‌చార్జి శిరీషతో పాటు విద్యార్థినులు ఉన్నారు.



ఫ్లకార్డులతో అవగా హన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రశ్నించే గొంతుకలను గెలిపించాలి




మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌లు పిలుపునిచ్చారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోజిల్లా స్థాయి ఎమ్మెల్యే ఎన్నికల వర్కుషాపును జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని, ఆయనను గెలిపిస్తే ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, ఉపాధ్యా యుల పక్షాన ప్రశ్నించే గొంతుక అవు తారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, నాయకులు మల్లారెడ్డి, రమానాథ్, శ్యాం సుందర్‌రావు, రజనీష్‌జైన్, వెంకటకృష్ణ, శంకర్, ఏమాజీ, శ్రీదేవి, నారాయణరెడ్డి, సునీల్‌రెడ్డి, శ్రీదేవీ పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

నస్పూర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సీసీసీ-శ్రీరాంపూర్ లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ, సఖి క్లబ్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహిం చిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో వంద మందికి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి వారి సౌజన్యంతో వైస్ చైర్మన్ సురేష్ సహకారంతో స్థానిక లయన్స్ ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. శిబిరంలో వంద మంది పేర్లను నమోదు చేసుకోగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేశారు. ఇందులో 36 మందికి కంటి ఆపరేషన్లు అవసరం కాగా వారిని రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, క్యాంపు చైర్మన్ కొమ్మిడి మల్లారెడ్డి, కార్యదర్శి సమ్మయ్య గౌడ్, డిస్టిక్ విజన్ కార్యదర్శి డాక్టర్ సుగు ణాకర్ రెడ్డి, డాక్టర్ లతా జెట్టి, రాకేష్ రెడ్డి, లయన్స్ సభ్యులు వెంకట్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి ఒడిలో గాంధారి ఖిల్లా

నేటి నుంచి మైసమ్మ జాతర



జాతరలో ఏర్పాట్లు

మందమర్రిటౌన్/మందమర్రిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో నాయక పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో గాంధారిఖిలా జాతర శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం జాతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఖిల్లానురెడ్డి రాజులు నిర్మించారని ప్రతితి. గుట్టలపై నిర్మించిన బా వులు, అంగడిలు సందర్శకులను అబ్బురపరుస్తుంటాయి. మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట సమీపంలో రాష్ట్రీయ రహదారికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న గాంధారిఖిలా చరిత్ర ఎంతో ఘనమైంది. గుట్టల మధ్యవ్యవ సాయం కోసం చెరువును ఏర్పాటు చేశారు. వారు వినియోగించుకునే వస్తువులను భద్రంగా ఉంచేందుకు కొండలను తొలిచారు. గుట్టపైకి నడిచేందుకు మెట్లు ఏర్పాటు చేశారు. కాలభైర వుడు, మైసమ్మ తల్లి విగ్రహాలను గుట్టల గోడలకు చెక్కారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో గాంధారి ఖిలా జాతరను నాయకపోడ్ సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 14,15,16 తేదీల్లో జాతర జరగనుండగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆదివాసీనాయకపోడ్ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు లొడం రాజ్ కుమార్ తెలిపారు. 14న సదర్ భీమన్న దేవుళ్లను కాలినడక ద్వా రా మంచిర్యాల గోదావరి నదికి తీసుకువెళ్లి స్నాన మాచరించి తిరిగి తీసుకువస్తారు. 15న గాంధారి ఖిలా సమీపంలోని దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. 16న మైసమ్మ ఆలయం వద్ద పట్నాలు వేసి నైవేద్యాలు సమ ర్పించి పూజలు చేస్తారు. అనంతరం జీడికోట వద్ద దర్బార్ నిర్వ హిం చడం ప్రతియేటా ఆనవాయితీగా వస్తోంది. మందమర్రి సీఐ, మున్సిపల్ అధికారులు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జాతర కమిటీ సభ్యులను ఏర్పాట్లను పూర్తిచేశారు.


●కాసిపేట : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల జాతరలే అత్యధికంగా ఉన్నాయి. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర, మేడారంలో జరిగే సమ్మక్క, సారక్క గిరిజన జాతరలకు ప్రపంచ పటంలోనే చోటు దక్కింది. ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లాలోని కెరమెరి మండలం గౌం దిలో నిర్వహించే జంగుబాయి జాతర,



బొక్కలగుట్టలోని గాంధారి మైసమ్మ దేవాలయం

దారులన్నీ జాతరల వైపే..

కాసిపేట :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జాతరల సందడి నెలకొంది. దారులన్ని జాతరలవైపే నడుస్తున్నాయి. దీంతో పల్లె, పట్నం తేడా లే కుండా ప్రజలందరూ జాతరలకు తరలివెళ్లి మొక్కులు చెల్లించుకుంటు న్నారు. పల్లెల్లో జరిగే జాతరల్లో దేవతలను, పున్య స్త్రీలను, పున్య పురు షులను పూజించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఏదైన ఒక దేవతను నిర్దిష్టమైన రోజుల్లో పూజించి పండగలు చేయడమే జాతర విశిష్టతను తెలియజేస్తుంది.



ఎడ్లంబడ్లపై జాతరకు వెళ్తున్న గిరిజనులు

మందమర్రి మండలం గాంధరి మైసమ్మ కొలవై ఉన్న ప్రాంతాలు చారిత్రమకమైనవి కావడంతో ఈ జాతరలు మరింత ప్రత్యేకతను సంతరించుకున్నాయి. కౌటల మండలం కంకాలమ్మ జాతర, సిర్పూర్ టి మండలంలో జరిగే టోంకిని హనుమాన్ జాతరలు వేటికవే ప్రత్యేకం. గూడెం సత్యనారాయణస్వామి, రెబ్బెన మండలం గంగాపూర్‌ల జరిగే బాలాజీ వెంకటేవ్వర స్వామి జాతరలు అత్యంత పత్రమైనవిగా భక్తులు చెబుతుంటారు. అలాగే ఈ నెల 26న మహాశివరాత్రికి శైవక్షేత్రాలు వేలాల మల్లికార్జున స్వామి, కత్తెరశా లలో కొమురవెల్లి మల్లన్న, కాగజ్‌నగర్ ఈజ్‌గాంలో నిర్వహించే మ ల్లన్న బోనాలు, బెల్లంపల్లి మండలం బుగ్గరాజేశ్వర స్వామి జాతర లకు శైవక్షేత్రాలు ముస్తాబవుతున్నాయి. రైతుల పంట దిగుబడులు వచ్చిన తర్వాత వచ్చే జాతరలకు హాజరై మొక్కులు చెల్లించుకుంటున్నారు.

ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

చెన్నూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సుబ్బరాంపల్లి, కిష్టంపేట గ్రామాల సమీపంలోని సారలమ్మ గద్దె వద్దకు బుధవారంరాత్రి సారలమ్మను తీసుకుని వచ్చారు. గురువారం సమ్మక్కను గద్దెలపైకి తీసుకువచ్చారు. భక్తులు సమ్మక్క సారల మ్మలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బోనాలు పోసి కోళ్లను, మేకలను బలిచ్చారు. పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.

నెన్నెల : మండలంలోని జంగాల్‌పేటలో సమ్మక్క-సారలమ్మ జాతర వైభవంగ జరుగుతోంది. రెండోరోజైన గురువారం సమ్మ క్కను అడవి నుంచి గద్దెల వద్దకు భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చారు. గిరిజన పూజారులు సంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి గద్దెపై ప్రతిష్ఠించారు. గిరిజన నృత్యాలతో ఆ ప్రాంతం అంతా మారు మోగిపోయింది.

'పది'లమైన విజయానికి సూత్రాలు



- విద్యార్థులకు నిపుణుల సూచనలు
- భయం వీడి సాధన చేస్తే ఉత్తమ ఫలితాలు

వాంకిడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్య.. ఉజ్వల భవిష్యత్తుకు వారధి వంటిది పదో తర గతిలో ఉత్తీర్ణత. ఇంతటి ముఖ్యమైన పరీక్షలు మార్చి నెలలో ప్రారంభం కానున్నాయి. ఇందులో మంచి మార్కులు సాధించి భవితను 'పది'ల పర్చుకునేందుకు చేతిలో ఉన్న ఈ కొద్ది రోజులు ఎంతో కీలకం. విద్యార్థులు అవగాహనతో ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమని సబ్జెక్టు నిపుణులు తెలి యజేస్తున్నారు. ఈ నేప థ్యంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలల్లో పని చేస్తున్న ఉపాధ్యా యుల సూచనలు.. సలహాలపై పరీక్షలు రాయబోయే విద్యార్థు లకు 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

వ్యాకరణంపై పట్టు సాధించాలి..



రాథోడ్ రవీందర్ - ఎస్ఏ తెలుగు - జడ్పీఎస్ఎస్ జన్కాపూర్

మాతృభాషపై పట్టు సాధించాలంటనే వ్యాకరణం పై పూర్తిగా అవగాహన పెంచుకోవా లి. తెలుగులో మొత్తం మూడు విభాగాలు ఉంటాయి. మొదటికి 32, రెండుకు 36, మూడుకు 32 మార్కులు కేటాయిస్తారు. మొదటి భాగం అవగాహన, ప్రతిస్పందన అనే సామర్థ్యం ద్వారా మంచి మార్కులు సాధించవచ్చు. పద్యాలు బాగా అర్థం చేసుకోవాలి. స్వీయ రచన, ముఖాముఖి, కరపత్రం, అభినందన వ్యాసం, పదజా లం, వ్యాకరణాం శాలపై పట్టు సాధిస్తే మంచి మార్కులు పొందొచ్చు.

ఆంగ్లంపై భయం వద్దు..



డి. విష్ణువర్ధన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు- జడ్పీఎస్ఎస్ గోయేగాం

గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్టు విష యంలో భయాన్ని విడనాడాలి. శ్రద్ధగా ముఖ్యమైన విషయాలను అవగాహన చేసుకుని ప్రాక్టీస్ చేస్తే వార్షిక పరీక్షల్లో సులభంగా మంచి మార్కులు సాధిం చవచ్చు. పేరాగ్రాఫ్, పాసేజ్‌లను అర్థం చేసుకుంటే ఇచ్చిన ప్రశ్నలను చదివి అందులోనే జవాబులు గుర్తించవచ్చు. లెటర్ రైటింగ్, బయోగ్రాఫికల్ స్కెచ్, ఇంటర్వ్యూ , మైనర్ డిస్కోర్సుల్లో నోటీసు, మెసేజ్, పోస్టర్ డైరీరైటింగ్ ప్రాక్టీస్ చేయాలి. రోజుకు ఒక అంశాన్ని అవగాహన చేసుకొని సాధన చేసినట్లయితే పరీక్షల్లో సులభంగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావచ్చు.

మార్కులకు జీవం పోసే శాస్త్రం..



- వడ్లూరి రాజేష్,- జీవశాస్త్ర ఉపాధ్యాయుడు - జడ్పీఎస్ఎస్ జన్కాపూర్

జీవశాస్త్రంలో మంచి మార్కులు సాధించాలంటే చార్టులు, బొమ్మలను ప్రాక్టీస్ చేసుకొని భాగాలను గుర్తించాలి. ఇందులో 50 మార్కుల్లో అత్యధికంగా పొందే వీలు ఉంది. ప్రయోగాలకు సంబంధించి పరి కరాలను జాగ్రత్తగా గుర్తించాలి. ఇందుకు గానూ మానవ విసర్జన, పుష్ప నిర్మాణం, మానవ, స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థ, వానవ లింగ నిర్ధయం చిత్రాలు బాగా సాధన చేయాలి. కిరణ జన్య సంయోగక్రియకు కార్బన్ డయాక్సైడ్ అవసరం. పిండి పదార్థాలపై లాలాజల చర్య, రైజోపస్ ప్రయోగాలను వివరంగా తెలుసుకోవాలి.

మెళకువలతో గణితం సులువు..



- జాడి సంతోష్- గణిత ఉపాధ్యాయుడు, జన్కాపూర్

గణితంపై భయం తొలగాలంటే విద్యార్థులకు తగిన మెళకువలు నేర్పించాలి. ఎస్‌సీఆర్‌టీ రూపొందించిన మాదిరి ప్రశ్నాపత్రాలు సాధన చేస్తే గణితంలో మంచి మార్కులు సాధ్యం. సీ, డీ గ్రేడ్ విద్యార్థులు బ్లూ ప్రింట్‌ను గమనించి సులభమైన చాప్టర్లను ఎక్కువసార్లు అభ్యసన చేయాలి. కరుణులు, సాంఖ్యకశాస్త్రం, సంభా వ్యత, గ్రాఫ్ పూర్తిగా నేర్చు కోవాలి. బహుపదులు, శూన్య విలువలు కొనుగొనుట, మూలాల స్వభావం, త్రికోణీయ నిష్పత్తుల పాఠాలను ప్రత్యేకంగా చదవాలి.

సాంఘికశాస్త్రం అర్థం చేసుకుంటే మార్కులు..



-ఎస్. విజేష్- సాంఘికశాస్త్రం ఉపాధ్యాయుడు- జన్కాపూర్

సాంఘికశాస్త్రంలోని ప్రశ్నలుఅర్థం చేసుకుని రాయ గలిగితే మంచి మార్కులు సాధించవచ్చు. బార్ గ్రాఫ్, గ్రాఫ్ రేఖాచిత్రాలు, పట్టికలపై అవగాహన కలి గి ఉండాలి. మ్యాప్ పాయింటింగ్ (ఇండియా, ప్రపం చం) బాగా సాధన చేయాలి. నినాదాలు, కరప త్రం, లేఖ సాధన చేయాలి. ప్రశ్నకు కేటాయించిన మార్కు ల ఆధారంగా సమాధానం రాయాలి. పాఠ్యపుస్తకాల్లో ఉన్న కీలక పదాలను చదవాలి. సమాచారం ఇచ్చి విశ్లేషించండి అని ఇచ్చినప్పుడు అర్థం చేసుకొని సొంతమాటల్లో రాస్తే మంచిమార్కులు వస్తాయి.

భౌతికం.. కష్టం కాదు.. ఏమాత్రం..



బి మల్లికార్జున్- భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు- జన్కాపూర్

అర్థం చేసుకుంటే భౌతికశాస్త్రంలో మంచి మార్కు లు సులభం. పటం గీసి భాగాలను గుర్తించడంపై ప్రాక్టీస్ చేయాలి. పాఠం వారీగా ఇచ్చిన భావనల వివరణ బాగా చదవి అర్థం చేసుకోవడంతో మంచి మార్కులు సాధించు కోవచ్చు. భౌతికశాస్త్రంలో నాలుగు, రసాయన శాస్త్రంలో నాలుగు పాఠాలున్నాయి. హస్వదృష్టి, దీర్ఘదృష్టి లోపాలు, ఎండ మావులు, ఇంద్రధనుస్సు ఏర్పడే విధానంపై పట్టు సాధిం చాలి. విద్యుత్తు, డీసీ జనరేటర్ పని చేసే విధానం, నూత న ఆవర్తన పట్టిక నిర్మాణం, కెమికల్ రియాక్షన్, ఈక్వేష న్స్, మెటల్స్, నాన్ మెటల్స్ పాఠాలపై దృష్టి పెట్టాలి.

హిందీలో పేరాగ్రాఫ్‌లను బాగా చదవాలి..



- దుర్గం మారుతి. హిందీపండిట్- జడ్పీఎస్ఎస్ జన్కాపూర్

హిందీలో పఠిత్ గద్యాంశ్, అపఠిత్ గద్యాంశ్ నుంచి ఉపవాచకం పాఠాలనుంచి పేరాగ్రాఫ్‌లు ఉంటాయి. వీటిని ముందే కష్టపడి చదువాల్సిన అవసరం లేదు. ప్రశ్న పత్రం ఇచ్చిన తర్వాత ఆలస్యం చేయకుండా 10 నిమిషాలు పేరాగ్రాఫ్‌లను వాటి కింద ఇచ్చిన ప్రశ్నలను శ్రద్ధగా చదివతే అన్ని ప్రశ్నలకు సులువుగా జవాబులు రాయవచ్చు. కవిపరిచయాలు చదువుకోవాలి, పోస్టర్ తయారు చేయడం, నినాదాలు, లేఖ, వ్యాసం రాయడంపై ప్రాక్టీస్ చేస్తే మంచి మా ర్కులు సాధించుకోవచ్చు.

ప్రారంభించారు..నిర్వహణ మరిచారు..

- తాళ్లపేటలో తెరుచుకోని గ్రంథాలయం

దండేపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామంలో ప్రధాన రహదారి పక్క గల జీసీసీ భవనంలో 2023 జూన్ 20రోజున అప్పటి మంచిర్యాల జిల్లా ఆడిషనల్ కలెక్టర్ రాహుల్ గ్రంథాల యాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఎడాది పాటు కొనసాగింది. కొంత కాలంగా గ్రంథాలయ నిర్వహణ గురించి ఎవరు పట్టుంచుకోక పోవడంతో ప్రస్తుతం గ్రంథాలయం తెరుచుకో వడం లేదు. కోన్నేళ్లుగా జీసీసీ భవనం నిరుపయోగంగా ఉండటం చూచిన జిల్లా అధికారులు స్పందించి, ఆ భవనాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు రూ.4 నుంచి 5 లక్షల డీఎంఎఫ్‌టి నిధుల కేటా యించి, భవనానికి మరమ్మతులు చేప ట్టారు. ఆ భవనంలో యువ తి, యువకుల, విద్యార్థుల కోసం గ్రంథాలయాన్ని జిల్లా అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో గ్రంథా లయాన్ని ప్రారంభించారే తప్ప వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం నిరుయోగంగా మారింది. అధికారులు లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టి ఏ ర్పాటు చేసిన గ్రంథాలయ నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయిం చి గ్రంథాలయాన్ని వినియోగంలోకి తీసుకవచ్చే విధంగా జిల్లా ఉన్నతా శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



తాళ్లపేటలో నిరుపయోగంగా మారిన గ్రంథాలయం

ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

- 13 మంది నామినేషన్ల ఉపసంహరణ
- పట్టభద్రుల స్థానానికి 56 మంది ...
- ఉపాధ్యాయ స్థానంలో 15 మంది పోటీ

కరీంనగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభ ద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. గురువారం 13 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉపసంహరణ అనంతరం 71 మంది పోటీలో ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది పోటీ చేస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో వంద నామినేషన్లు దాఖలు కాగా 32 నామినేషన్లను స్క్రూటినిలో తిరస్కరించారు. పట్టభద్రుల స్థానంలో 13 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఉపాధ్యాయ స్థానానికి 17 నామినేషన్లు వచ్చాయి. వాటిలో ఒక నామినేషన్‌ను స్క్రూటినిలో తిరస్కరిం చారు. ఒకరు నామినేషన్ ఉపసంహరించుకోగా 15 మంది పోటీలో ఉన్నారు. ఈనెల 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటి స్తారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా చినమైల్ అంజిరెడ్డి, బహుజన సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ, ఆలిండియా కిసాన్ జనతా పార్టీ అభ్యర్థిగా లంటు చంద్రశేఖర్, తెలంగాణ ప్రజా శక్తి పార్టీ అభ్యర్థిగా దొడ్ల వెంకటేశం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా స ర్దార్ రవీందర్‌సింగ్, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి గా బక్క. జడ్సన్, ధర్మసమాజ్‌పార్టీ అభ్యర్థిగా మంద జ్యోతి, తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ అభ్యర్థిగా బొల్లి సుభాష్, నేషనల్ నవ క్రాంతి పార్టీ అభ్యర్థిగా సిలివేరు ఇంద్రగౌడ్ పోటీలో ఉన్నారు. వీరితో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ట్రస్మా రాష్ట్ర మాజీ చైర్మన్ యాదగిరి శేఖర్‌రావు, ముస్తాక్ అలీ, మరో 44 మంది ఇండిపెండెంట్లుగా బరిలో ఉన్నారు. ఉపాధ్యా య ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా మల్క. కొము రయ్య, బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థిగా యాటకారి సాయన్న, దళిత బహుజన్ పార్టీ అభ్యర్థి గవ్వల లక్ష్మీ, ఇండిపెండెంట్లుగా వై. అశోక్‌కుమార్, కంటె సాయన్న, కూర రఘోత్తంరెడ్డి, చాలిక చంద్రశేఖర్, జగ్గు మల్లారెడ్డి, తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, ముత్తారం నర్సింహస్వామి, వంగ మహేందర్‌రెడ్డి, జర్నలిస్టు విక్రమ్‌రెడ్డి వేముల, సిలివేరు శ్రీకాంత్, ఎల్ సుహాసిని పోటీలో ఉన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు ఇక గెలుపు కోసం ప్రచారం చేయనున్నారు.

పాఠశాలల్లో డీఈవో తనిఖీ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యా లయంతో పాటు పలు పాఠశాలలను గురు వారం డీఈవో గమానియల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి ప రీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంత రం మొదటి సారిగా కాగజ్‌నగర్‌కు రావ డంతో ఉపాధ్యాయులు సన్మానించారు. ఆయన వెంట ఎంఈవో ప్రభాకర్ ఉన్నారు.

ముగ్గురు నిందితుల అరెస్టు

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్ర జ్యోతి) : బెల్లంపల్లి పట్టణంలోని కాల్‌టె క్స్ ఎస్ఆర్ఆర్ బార్‌లో తాండూర్‌కు చెందిన బండారి వంశీపై ఈ నెల 7వ తేదీన దాడి చేసిన ఘటనలో ముగ్గురు నిందితులు కోట సోహీల్, కాలం నవీన్, చింతం సాయికుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం గురువారం బెల్లంపల్లి కోర్టులో హాజరు పర్చినట్లు బెల్లంపల్లి రూర ల్ సీఐ అఫ్జలుద్దీన్ అన్నారు. సమావేశంలో టూ టౌన్ ఎస్ఐ మహేందర్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు నిలిపివేయడం సరికాదు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సర్వర్ డౌన్ పేరు తో శుక్రవారం నుంచి పత్తి కొనుగోళ్ల నిలిపివేయడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, శ్రీనివాస్ అన్నారు ప్రత్యామ్నాయంగా సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్ల చేపట్టాలని గురువా రం కలెక్టర్ వేంకటేష్ దోత్రేకు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, రాజేందర్, మాలశ్రీ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరంపై దాడులు

భీమారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : భీమారం గ్రామ శివారులో గురువారం గుడుంబా స్థావరంపై ఎక్సైజ్ అధికారులతో కలిసి దాడి చేసినట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు. ఈ దాడిలో రెండు లీటర్ల గుడుంబా, సుమారు 70 లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి ఉపయోగిం చే ముడి సరుకును స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్ఐ తెలిపారు. దాడిలో పోలీసులు సత్తిరెడ్డి, అశోక్, నిహాల్, రాజ్‌కుమార్, ఎక్సై జ్ సిబ్బంది రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

నాలుగు ట్రాక్టర్లు సీజ్

బెజ్జూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాపుగూడ సమీపంలోని రిజర్వ్ ఫారెస్టులో ఇటీవల తవ్వకాలు చేపట్టిన ఘటనలో గురువారం ఒక ఎక్స్‌కావేటర్, నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశామని బెజ్జూరు రేంజ్ అధికారి ముసావిర్ తెలిపారు. మొరం తవ్వకాలు జరిపిన వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురిపై కేసు నమోదు చేశా మని చెప్పారు. స్వాధీనం చేసుకున్న వాహనాల ను కాగజ్‌నగర్ అటవీ డివిజన్ కార్యాల యానికి తరలించామని రేంజ్ అధికారి ముసావిర్ తెలిపారు.



కొత్త బావులు ప్రారంభించాలి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పాత బావులు మూతపడుతున్న నేపథ్యంలో కొత్త బావులు ప్రారంభించాలని ఐఎఫ్‌టీయూ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ జాఫర్, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఐఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద చలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త బావులు ప్రారంభించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులను పపర్మనెంటు చేయాలనే డిమాండ్లతో ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టామని తెలిపారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో రాజకీయ జోక్యం తగదని అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్-బీఎంఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి పి మాధవనాయక్ అన్నారు. ఈనెల 12, 13 తేదీల్లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన యూనియన్ సమావేశంలో ఆయనను జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థలోరాజకీయ జోక్యంతో సంస్థ మనుగడకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 35 వేల కోట్ల రూపాయలు బకాయి పడిందని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తన నియా మకానికి కృషి చేసిన బీఎంఎస్ బొగ్గు గనుల ఇన్‌చార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మాధవనాయక్‌కు శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు.

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి



ఐకే 1ఏ గనిలో మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం

జైపూర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు సమ ష్టిగా రక్షణతో కూడిన నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలని సింగరేణి సీఎండీ బలరాం అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే1ఏ , ఐకే1ఏ ఓసీపీని గు రువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు వారికి కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించానలి చెప్పారు. భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరు కావాలన్నారు. మ్యాన్ రైడింగ్ సిస్టం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరిన వారు తప్పనిసరిగా ఐదేళ్ల భూగర్భ గనుల్లో పనిచేయాలన్నారు. ఐకే1ఏ జీవి తకాలం మరో 20 సంవత్సరాలు పెరిగిందన్నారు. సూపర్ వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్లు, సపో ర్టుమెన్, వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో సీఎండీ మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఉద్యోగులతో కలిసి క్యాంటీన్‌లో అల్పాహారం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, గని ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, గని మేనేజర్‌లు రవికుమార్, నాగన్న, రక్షనాధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్, (ఆంధ్రజ్యోతి): ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, సంస్థ రక్షణార్థమే కోదండ రామాలయం నిర్మాణం చేసినట్లు సింగరేణి సీఎండీ ఎస్. బలరాం అన్నారు. ఎస్టీపీపీలో నూతనంగా నిర్మించిన కోదండరా మాలయాన్ని సీఎండీతో పాటు డైరెక్టర్లు సూర్యనారా యణ, వెంకటేశ్వర్లు సందర్శించి పూజలు చేశారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం, డైరెక్టర్ ఆపరేషన్ ఎల్‌వీ సూర్యనారాయణ, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు కె.వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి గోలేటిలో ప ర్యటించారు. మొదట సీహెచ్‌పీకి చేరుకుని ఉద్యోగు లతో సీఎండీ మాట్లాడారు. ఖైరిగూడ ఓసీ ఈస్ట్ వ్యూ పాయింట్‌కుచేరుకొని పని స్థలాలు, విద్యుత్ వెలుగుల ఏర్పాట్లు పరిశీలించారు. కార్యక్రమంలో జీఎం శ్రీని వాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఎస్‌ఓటు జీఎం రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ సింగరేణి ఉద్యోగి పెట్రోలు పోసుకొని గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎస్సై సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం... శ్రీరాంపూర్ ఆర్కే-8 కాలనీకి చెందిన కల్లెపల్లి వెంకటేష్ (35) సింగరేణి ఉద్యోగి. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-3 గనిలో విధులు నిర్వహిస్తున్నాడు. కొంత కాలం గా భార్యతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో రెండు నెలల క్రితం వెంక టేష్ భార్య పుట్టింటికి వెళ్లింది. మనస్థాపానికి గురై గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయ త్నం చేసుకున్నాడు. స్థానికులు గమనించి 108కి సమాచారం అందంచగా, ఆర్కే-8 డిస్పెన్సరీ కి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనం తరం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దాడి చేసిన వ్యక్తి అరెస్టు



మాట్లాడుతున్న ఎస్సై రమేశ్

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లగురిజాల నయారా పెట్రోలు బంకు సమీపంలో ఈ నెల 6వ తేదీన రాత్రి తాళ్లగురిజాలకు చెందిన గుడిసెల శివకుమార్ అనే వ్యక్తిని కర్రలతో దాడి చేసిన బట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన రత్నం సోమును గురువారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం బెల్లంపల్లి మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్ తెలిపారు. సో ము, శివకుమార్‌లు స్నేహితులు. వారి మధ్య వ్యక్తిగత గొడవలు రావ డంతో సోము జాడి సాగర్‌తో కలిసి శివకుమార్‌పై కర్రలతో దాడి చేశా రని తెలిపారు. బాధితుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని సోమును అరెస్టు చేయగా సాగర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తుండగా కూలిన ర్యాంపు విద్యార్థినులకు గాయాలు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలో గల సెయింట్‌మేరీ హైస్కూల్ పాఠశాలలో గురువారం డ్యా న్స్ ప్రాక్టీస్ చేస్తుండగా ర్యాంపు కూలడంతో విద్యార్థినులకు గాయాలయ్యాయి. ఈ నెల 15న వార్షికోత్సవం ఉన్న నేపథ్యంలో డ్యాన్స్ మాస్టర్ల పర్యవేక్షణలో విద్యార్థులు డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తుండగా ర్యాంపు ఒక్కసారిగా కూలడంతో నలుగురు విద్యార్థినులు ఒక్కసారిగా కిందపడ్డారు. ఇందులో విద్యార్థినుల కాళ్లపై, ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన పాఠశాల సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఈ విషయంపై పాఠశాల ఫాదర్ జేక్‌ను వివరణ కోరగా విద్యార్థినులు డ్యాన్స్ చేస్తుండగా ర్యాంపు మీద నుంచి కింద పడడంతో గాయాలయ్యాయని తెలిపారు.

పశువుల అక్రమ రవాణ కేసులో ఇద్దరి రిమాండ్

వాంకిడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పశువులను అక్రమంగా రవాణా చేసిన కేసులో ఇద్దరిని రిమాండ్‌కు తరలించామని ఎఐ సతీష్, ఎస్సై ప్రశాంత్ అన్నారు. పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బుధవారం మండలంలోని ఖమన ఎక్స్ రోడ్డు వద్ద వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 20 పశువు లను పట్టుకున్న సమయంలో వాంకిడి మండలంలోని మహాగామ్‌కు చెందిన ఎండీ. శాదుల్ (34) వాంకిడికి చె ందిన శేక్ అజీమ్ (40) పారిపోయారని చెప్పారు. గురువారం వారిని పట్టుకొని కోర్టులో హాజరు పర్చామని చెప్పారు. మేజిస్ట్రేట్ ఇద్దరికి 14 రోజుల రిమాండ్ విధిం చారని అన్నారు. పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువులు రవాణా చేసే సమ యంలో పంచాయతీ అనుమతి రశీదు చూపించాలని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై ప్రశాంత్

వాంకిడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రశాంత్ అన్నారు. మండ ల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పీవీఆర్ కన్‌స్ట్రక్షన్ సివిల్ ఇంజనీర్ దుర్గం ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం సైబర్ నేరాలపై నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటర్‌నెట్ వినియోగం పెరిగిన కొద్ది సైబర్ నేరాలు పెరిగిపోతు న్నాయని చెప్పారు. సెల్ ఫోన్‌ల వినియో గంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలన్నారు. గుర్తుతెలియని నంబర్లతో ఫోన్‌లు వస్తే వాటిని లిఫ్ట్ చేయవద్దని, ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడిన బాదిలు ఉంటే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ జాడి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చూపులు కలిసిన శుభవేళ..



- మదిని దోచి.. ప్రేమలో గెలిచి..
- నేడు ప్రేమికుల దినోత్సవం

మంచిర్యాల క్రైం/కలెక్టరేట్/దండేపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : వాలెంటైన్స్‌డే.. ఏడాదంతా ప్రేమికులు ఎదురుచూ సే ఒక రోజు. అదే ఫిబ్రవరి 14. ప్రేమికుల రోజుగా జరుపుకోవడంతో ఈరోజుకు అంతటి ప్రాముఖ్యం ఉంది. ఇష్టపడ్డ అమ్మాయికి తన ప్రేమను వ్యక్త ప రిచేందుకు ఇదే మంచిరోజుగా భావిస్తుంటారు. అందుకే ముహూర్తాలతో సంబంధం లేకుండా ఎక్కువ శాతం ప్రేమ జంటలు వాలెంటైన్స్‌డే నాడే వివా హాలు చేసుకుని ఒక్కటవుతారు. ఒక విధంగా ప్రేమికు లకు ఫిబ్రవరి 14 ఒక పండుగ లాంటిదే. ప్రేమించిన అమ్మాయికైనా, ప్రేమ పెళ్లి చేసుకున్న భార్యకైనా వాలెంటైన్స్‌డే నాడు ఒక ప్రత్యేక గిఫ్ట్ ఇచ్చి ఆనందపర చాలనుకుంటారు.

ఫిబ్రవరి 14 నాడే ఎందుకు..

రోమ్‌లో వాలెంటైన్ అనే క్రైస్తవ ప్రవక్త.. ప్రేమతో జీవించడాన్ని ఇష్టపడేవాడు. ఆ దిశ లోనే యువతీయువకులను ప్రోత్సహించే వాడు. సమాజంలో పెరుగుతున్న హింస, స్వార్థం, ద్వేషం లాంటి చెడు గుణాలపై పోరా డేందుకు ప్రేమను మించిన ఆయుధం లేదని చెప్పేవాడు. రోమ్ చక్రవర్తి కూతురు ఇతని పట్ల ఆకర్షితురాలవుతుంది. యువతను తప్పు దోవ పట్టిస్తు న్నాడంటూ వాలెంటైన్‌కు రోమ్ చక్రవర్తి మరణశిక్ష వి ధిస్తాడు. ఈ సంఘటన జరిగిన రెండు దశాబ్దాల తరవాత అప్పటి పోప్ ఫిబ్రవరి 14ని ప్రేమికుల రోజుగా ప్రకటించాడు. అప్పటి నుంచి వాలెంటైన్ పేరు మీద ప్రేమికులరోజు (వాలెంటైన్స్‌డే)ను జరుపు కుంటున్నారు.

ప్రేమకు నిలయంగా కన్నెపల్లి సదానందాలయం..



ఇద్దరు మనుషులు ఒక్కరై నవజీవనానికి కలిసి వెళ్లడమే ప్రేమ ప్రేమకు అర్థాలు అనేకం. ఆ ప్రే మికుల వివాహా లకు వేదికగా నిలుస్తోంది దండేపల్లి మండలం కన్నెపల్లి సదా నంద హరిస్వామి ఆలయం. కొన్నేళ్ల నుంచి ఎందరో ప్రేమి కులు స్నే హితులతో కలిసి వచ్చి ఈ ఆలయంలో పెళ్లిల్లు చే సుకుంటున్నారు. అందుకే ఈ దేవాలయం ప్రేమ పెళ్లిలకు నిలయంగా మారింది.

ఫిబ్రవరి 14నే మా పెళ్లి రోజు...

- గాండ్ల నరేష్- అనూష

ప్రేమికుల రోజుల మా పెళ్లి జరగడం మా అదృష్టం ఆ రోజు మరువలేనిది. 2013 ఫిబ్రవరి 14న మేము పెళ్లి చేసుకున్నాము. అనూష మా మేన మామ కూతురు కావడం కూడా కలిసొచ్చే అంశం. తల్లిదండ్రులు నిర్ణయించిన వివాహం అయినా ప్రేమికుల రోజున అనుకోకుండా ఈ ముహూర్తం కలిసి రావడం మాకు ఎంతో సంతో షాన్నిచ్చింది.



పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నాం

- బోడ ధర్మేందర్-రీనారాణి



మేము 24 సంవత్సరాల క్రితం ప్రేమించి పెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్నాం. ప్రేమించి పెళ్లి చేసుకున్న జీవితంలో స్థిరపడి ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలి. ప్రేమించిన వారు పెద్దలను ఎదురించి పెళ్లి చేసుకోవడం కంటే పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవడం చాలా మంచిది. పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకుంటే కుటుంబీకులతో కలిసి ఆనందంగా జీవితం కొనసాగించవచ్చు.

ప్రేమ పెళ్లికి మతం అడ్డు కాలేదు

-పిల్లలతో ఎస్‌కే జాకిర్, బుక్యా సునీత

కాసిపేట : స్వచ్ఛమైన ప్రేమకు కులమతాలు అ డ్డు పడలేవని ప్రేమ జంట ఎస్‌కే జాకిర్, బుక్యా సు నీత (సనా) నిరూపించారు. కాసిపేట మండలం చి న్న ధర్మారం గ్రామానికి చెందిన ఎస్‌కే జాకిర్ డిగ్రీ వరకు చదివి మంచిర్యాలలో వ్యాపారం చేసుకునే వా డు. మందమర్రి మండలం పులిమడుగుకు చెందిన బుక్యా సునీత ఎంఏ బీఈడీ చదివింది. అప్పుడే ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి పెళ్లికి దా రితీసింది. పెళ్లి కోసం సునీత తన కుటుంబాన్ని కాద నుకొని జాకిర్‌తో కలిసి నడిచింది. వీరిద్దరు 2011లో ప్రేమ వివాహం చేసుకున్నారు. కూతురు, కొడుకు ఉ న్నారు. స్వచ్ఛమైన ప్రేమకు ఏది అడ్డు కాదని, తాము ప్రేమను గెలిపించుకున్నామని ఇద్దరూ ఆనందంగా చెబుతున్నారు.



ముందు పరిచయం.. ఆ తర్వాత ప్రేమ పెళ్లి

- గౌరిశెట్టి శ్రీధర్, అనుపమ, లక్షెట్టిపేట

నా పేరు శ్రీధర్ లక్షెట్టిపేటలో స్వంతంగా ఫర్టిలైజర్ దుకాణం నడిపించుకుంటున్నాం. లక్షె ట్టిపేట ఉన్న అనుపమతో ముందుగా పరిచయం ఏర్పడిం ది. ఆ తర్వాత ప్రేమగా మారింది. 2003 మే 13న గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దేవాల యంలో పెళ్లి చేసుకున్నాం. మాకు కూతురు, కుమా రుడు ఉన్నారు. ప్రేమ వివాహంతోనే సుఖసంతో షాలతో గడుపుతున్నాం.



ఇంట్లో ఒప్పించి పెళ్లి చేసుకున్నాం..

-దొరిశెట్టి చంద్రశేఖర్ - సంధ్యారాణి

ఇద్దరం డిగ్రీ చదివినప్పుడే ప్రేమలో పడ్డాము. మూడేళ్ల పాటు మేం ప్రేమించుకున్నాం. మా ప్రే మ విషయం ఇంట్లో తెలిసింది. కానీ అమ్మాయి ఇంట్లో ఒప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వా రికే ఇచ్చి పెళ్లి చేస్తామని భీష్మించుకొని కూర్చు న్నారు. దీంతో నేను కష్టపడి సింగరేణి సంస్థలో టర్నర్‌గా జాబ్ సంపాదించు కున్నాను. తర్వాత వారి కుటుంబంతో మాట్లాడి ఒప్పించి పెళ్లి చేసుకున్నాం. ఇప్పుడు ఇద్దరు పిల్లలు. ఇద్దరిని ఒప్పించి పెళ్లి చేసు కోవడం వల్లనే మేం ఆనందంగా ఉన్నాం. ఎవరైనా కాని ప్రేమ వివాహం చేసుకుంటే తప్పు లేదు. కాని వారిని ఎదురించి బాధపెట్టి పెళ్లి చేసుకోవడమే తప్పు.



ప్రేమ వివాహమే కలిసొచ్చింది...

- పెంచాల మధూకర్ - స్రవంతి



మాది మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం వేంపల్లి. ఇరు కుటుంబాలను ఎదురించి 2016లో పెళ్లి చేసుకు న్నాం. ఒక పత్రికలో పని చేసుకుం టూ జీవనం సాగిస్తూ ప్రేమ వివాహం చేసుకు న్నా. మా మామ సింగరేణి ఉద్యోగి. కారుణ్య ని యామకాల్లో భాగంగా సింగరేణి ఉద్యోగం నాకు వచ్చింది. ప్రస్తుతం ఆర్కే 5 ఇంక్లైన్ శ్రీరాం పూర్ ఏరియాలో విధులు నిర్వహిస్తున్నా. ప్రేమ పెళ్లితోనే నాకు కలిసొచ్చింది.

పెద్దలను ఒప్పించి..

- సుద్దమపుడి నాగేశ్వర్ - విజయగిరి కళాశిల్ప



మేమిద్దరం 2010 నుంచి 2013 వరకు డిగ్రీ కళాశాలలో చదువు పూర్తి చేశాం. అప్పటి నుంచే ప్రేమ లో పడ్డాము. కాని మా ప్రేమ ను పెద్దలు ఒప్పుకోలేదు. 2015 నోటిఫికేషన్‌లో ఇద్దరం ఉద్యో గానికి ప్రిపేర్ అయి పరీక్ష రాశాం. కానీ ఉద్యోగం రాలేదు. 2018లో గ్రూప్-4కు సెలక్ట్ అయ్యాము. ప్రస్తుతం నేను మంచిర్యాల ఆర్డీవో ఆఫీసులో, నాగేశ్వర్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్నాడు. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవడం ద్వారా జీవితం సంతోషంగా సాగుతోంది.

సంక్షిప్త సమాచారం

వేమనపల్లి : మండలంలోని నీల్వాయి గ్రామానికి చెందిన కొప్పుల మధునయ్య, కొప్పుల చరణ్‌రాజ్, నాగారానికి చెందిన ముల్కల్ల సత్యనారాయణ, ముల్కల్ల ఓదె లు, చెన్నెల మల్లేష్‌లు గురువారం బీజేపీ లో చేరారు. జిల్లా కేంద్రంలో జరిగిన స మావేశంలో పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ కం డువాలు కప్పి ఆహ్వానించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్, బీజే వైఎం మండల అధ్యక్షుడు కంపెల అజ య్‌కుమార్ పాల్గొన్నారు.

కాసిపేట : రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల జా బితాపై అభ్యంతరాలుంటే చెప్పాలని ఎం పీడీవో సత్యనారాయణసింగ్ సూచించా రు. గురువారం ఎంపీడీవో కార్యాలయం లో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. సమావేశం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లి మం డల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ లు, జెడ్పీటీసీల పోలింగ్ బూత్‌ల వివరా లు తెలియజేస్తూ వివిధ రాజకీయ పార్టీ ల నాయకులతో సమావేశం నిర్వహిం చా రు. కార్యాలయం సూపరింటెండెంట్, సీపీ ఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీ నారా యణ పాల్గొన్నారు.

భీమిని: నిరంతర సమగ్ర మూ ల్యాం కరణలో భాగంగా గురువారం విద్యాశాఖ అధికారులు భీమిని, వెంకటాపూర్, వీగాం, కేజీబీవీ పాఠశాలల్లో పదవ తరగతి ఇం టర్నల్ మార్కులను పరిశీలించారు. పాఠ శాలల్లో పలు సలహాలు సూచనలు చేశా రు. ఎంఈవో కృష్ణమూర్తి, రమేష్, శ్రీని వాస్, జయలు ఉన్నారు.

తాండూర్ : మండల కేంద్రంలోని కే జీబీవీ పాఠశాలలో సెంటర్ ఆఫ్ ఫైనా న్స్ లిటరెస్‌లో భాగంగా అవగాహన సద స్సు నిర్వహించారు. తాండూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఇందాల్ మా ట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు, ఆన్‌లైన్ చెల్లింపులు, పొదుపు తదితర వాటిపై అ వగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో కేజీబీవీ ఎస్‌వో కవిత, పీఎఫ్ ఎల్ కౌన్సిలర్లు రవి, సత్యనారాయణ, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్మిళ్ల: ఈ నెల 16న సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర సదస్సు పోస్ట ర్లను గురువారం జిల్లా కేంద్రంలో నా యకులు విడుదల చేశారు. జిల్లా కార్య దర్శి గోపినాథ్, కాంతయ్య, రాజన్న, శివ ప్రసాద్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే పక్కాగా నిర్వహించాలి

భీమిని, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పంట న మోదులో భాగంగా డిజిటల్ క్రాప్ సర్వేను పక డ్బందీగా చేయాలని భీమిని ఏడీఏ సురేఖ ఆదేశిం చారు. గురువారం మండలంలోని వడాల గ్రామ శి వారులో చేస్తున్న డిజిటల్ క్రాప్ బుకింగ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ విస్తీర్ణ అధికారితో వివరాలు తెలుసుకొని మాట్లాడారు. ప్ర తీ సర్వే నంబరులో పంటల నమోదును డిజిటల్ క్రాప్ బుకింగ్ యాప్‌లో చేయాలని, దీని వల్ల రైతు లకు ఎంతో మేలు జరుగుతందని రైతులు సాగు చే సిన పంటలకు అనుగుణంగా ఎరువులు సమకూ ర్చుకోవడం, దిగుబడి ఆధారంగా కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయడానికి ఈ వివరాలు ఉపయోగ పడతాయన్నారు. రైతులు పండించిన పంటలకు బీ మా చేయడానికి దోహదపడు తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఏఈవోలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ఏఈవో వినోద్ కుమార్, రైతులు విఠల్, ఎస్‌కే సలీమ్, ధర్మయ్య ఉన్నారు.

కాసిపేట : మండలంలోని మల్కేపల్లి, వరి పే ట గ్రామాల్లో చేపడుతున్న డిజిటల్ పంటల నమో దు కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి ప్రభాకర్ పరి శీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సర్వే నెంబ రులోని పంట వద్దకు వెళ్లి డిజిటల్ పద్ధతిలో పంట నమోదు చేయడం వల్ల పంటల వివరాలు నమోద వుతాయని, దీని వల్ల రైతులకు మద్దతు ధర లభి స్తుందన్నారు. సందేహాలుంటే వ్యవసాయాధికారు లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈవోలు సంధ్య రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

హబ్ జెండర్ స్పెషలిస్టు డాక్టర్ మౌనిక

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సమా జంలో పూర్తిస్థాయిలో బాల్య వివాహాలను అరి కట్టాలని హబ్ జెండర్ స్పెషలిస్టు డాక్టర్ మౌనిక అన్నారు. మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ పా ఠశాలలో అదే విధంగా దొడేపల్లి గ్రామంలోని ప్ర భుత్వ ఉన్నత పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసు కోవడం వల్ల జీవితం నాషనం అవుతుందన్నారు. మన చుట్టు ప్రక్కల ఉన్న వాళ్లకు బాల్య వివా హాలను అరికట్టాలని వాటి వల్ల కలిగే నష్టాలను తెలియజేయాలన్నారు. అంతే కాకుండా మహి ళలు ముందుగా ఆత్మస్థైర్యంగా ఉండాలని మహి ళల రక్షణ కోసం ప్రభుత్వం చాలా ప్రత్యేక చట్టా లను తీసుకువచ్చిందన్నారు.

లింగ వివక్షత, లింగ సమానత్వం, బాల్య వివా హాల నిరోదక చట్టం, మాదకద్రవ్యాల నిషేదం, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్‌క్రై 1930, మహిళ ప్రాముఖ్యతలపై పూర్తి స్థాయిలో అవగాహన క ల్పించారు. అంతకు ముందు విద్యార్థులచే సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

ఈకార్యక్రమంలో కేజీబీవి ప్రిన్సిపల్ స్వప్న, దొ డేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వి ద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

లక్షెట్టిపేట, ఫిబ్రవరీ 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విశ్రాంతి భవనంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీకున నిర్వహిస్తున్న చ లో హైద్రాబాద్ పోస్టర్లను నాయకులు విడుదల చే సారు. జిల్లా కార్యదర్శి లాల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమ లు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతు న్నట్లు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డిమల్ల ప్రకాశం, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లన్న, ఏఐకేఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దొండ ప్రభాకర్, పీ వోడబ్లు జిల్లా కార్యదర్శి అరుణ, ఐఎఫ్‌టియు నాయ కులు సురేందర్, రాజేశం, సయ్యద్, కిష్టయ్య పాల్గొన్నారు.

మీడియా అధ్యక్షుడిగా అభినయ్

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా చింత అభినయ్ ని యమితులయ్యారు. జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మూడు మండలాల మీడియా సమావేశంలో సభ్యు లంతా ఆయన్ని అధ్యక్షుడిగా నియమిస్తూ తీర్మానిం చారు. గురువారం ఐబీలో ఏర్పాటు చేసిన సన్మాన కా ర్యక్రమంలో వివిధ పార్టీల సంఘాల నాయకులతో పాటు తోటి విలేకరులు ఆయనను సన్మానించారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణం రాజీవ్‌నగర్‌లోని తెలంగాణ నగ ర్‌లో ఓ బురద కుంటలో పడి గుర్తు తెలియని వృద్ధు డు మృతి చెందినట్లు మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్ర మోద్‌రావు తెలిపారు. వృద్ధుడి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చామని, పూర్తి వివరా ల కోసం సెల్ 8712656534లో సంప్రదించాలని సీఐ తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

జన్నారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు క్రమ శిక్షణతో చదివితేనే ఉన్న త శిఖరాలకు చేరుకుంటారని హైద్రాబా ద్‌కుచెందిన ప్రముఖ సైకియాట్రిస్టు సం ద్ర సుధీర్ కుమార్, మోటివే షనల్ స్పీకర్ జగిత్యాలకు చెందిన బొల్ల రాజేందర్ అ న్నారు. గురువారం మండలంలోని తపాల పూర్ ప్రభుత్వ, కలమడుగులోని వివేకా నంద, జయరాణి ఇంగ్లీష్ మీడియం పాఠ శాలతో పాటు పలు పాఠశాలలు, జూని యర్ కళాశాలల విద్యార్థులకు మో టివేష న్ తరగతులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యా ర్థి ప్రణాళికబద్ధంగా చదువుతూ తల్లిదం డ్రుల ఆశయాలకు అనుగుణంగా ముం దుకు సాగితే విజయాలు వారి చెంతకే వ స్తాయన్నారు. ప్రతి విద్యార్థి ఆలోచన వి. దానాన్ని ఎప్పటికప్పుడు మార్పు చేస్తూ సొసైటీకి అనుగుణంగా మారుతూ చదవా లని పేర్కొన్నారు. ప్రణాళికలతో చదవ డం వల్ల సఫలీకృతులవుతారన్నారు. కా ర్యక్రమంలో రాఘవేంద్ర ట్రస్టు చైర్మన్, మాజీ జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, డైరెక్టర్ లు సంపత్, నరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సైకియాట్రిస్టు,మోటివేషనల్ స్పీకర్, రాఘవేంద్ర ట్రస్టు చైర్మన్,మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్

నిబంధనలకు పాతర..

(5వ పేజీ తరువాయి)

ఫైప్‌లైన్ సిస్టమ్ అమలు చేయాలి. ఫైర్ ఎస్టింగిషర్‌లు విధిగా ఏర్పాటు చేయాల్సి ఉండటంతోపాటు ఫంక్షన్ హాల్ చుట్టూ ఫైరిం జన్ తిరగగలిగే ఏర్పాట్లు ఉండాలి. జిల్లాలో ఏ ఒక్క ఫంక్షన్ హాల్ లో కూడా పూర్తిస్థాయి నిబంధనలు అమలు కావడంలేదనే అభి ప్రాయాలు ఉన్నాయి.

● సర్వీస్ టాక్స్‌ల చెల్లింపులకూ ఎగనామం...?

ఫంక్షన్ హాళ్ల నిర్వహకులు మున్సిపాలిటీ టాక్స్, సర్వీస్ టాక్స్ చె ల్లించాలనే నిబంధన ఉంది. సర్వీస్ టాక్స్ అధికారుల పర్యవేక్షణ లోపించి యజమానులదే ఇష్టారాజ్యంగా నడుస్తోంది. ఫంక్షన్ హాళ్ల లలో నిర్వహించే శుభకార్యాలకు లెక్క పత్రాలు లేకపోవడంతో పె ద్ద మొత్తంలో సర్వీస్ టాక్స్ చెల్లింపులకు ఎగనామం పెడుతున్న ట్లు సమాచారం. వివాహాల సమయంలో భోజనాలకు క్యాటరింగ్ ఇచ్చిన పక్షంలో నిర్వాహకులు సేల్స్‌టాక్స్ చెల్లించాల్సి ఉండగా టా క్స్‌లు సక్రమంగా చెల్లించడంలేదని తెలుస్తోంది.

● లక్షల్లో కిరాయిలు..

కొద్దిగా పేరుండి, పార్కింగ్ సదుపాయలు ఉన్న ఫంక్షన్ హాళ్లకు ఒక్కో కార్యానికి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. అదికూ డా రెండు నెలలు ముందుగా బుక్ చేసుకుంటేనే హాల్ అందుబా టులో ఉంటుంది. సీజన్‌లో ఒక్కో చోట రోజుకు రెండేసి ఫంక్షన్లు జరుగుతుంటాయి. అలా ఒక్క సీజన్‌లోనే తమ ఏడాది మెయింట నెన్స్‌కు సరిపడా వసూలు చేస్తున్నారు. మిగతా రోజుల్లో పార్టీలు, సభలు, సమావేశాలు ఎలాగూ జరుగుతాయి. ఫంక్షన్ హాళ్ల బిజినెస్ లాభసాటిగా ఉండటంతో జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో నిత్యం కొత్త హాళ్లు పుట్టుకు వస్తూనే ఉన్నాయి.

ఎత్తిపోతల పరికరాలు దొంగల పాలు

కోటపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొల్లూరు, బోరంపల్లి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పరికరాలు దొం గల పాలవుతున్నాయని దీనిపై విచారణ జరపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. గురువారం బిఆర్‌ఎస్‌పీ నాయకులు జయరావు, రాతిపల్లి నగేష్, కుందారపు చంద్రన్న, సీపీఎం నా యకులు ఎర్మ పున్నంలతో కలిసి ఎత్తిపోతల పథకాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ మోటా ర్లు, పైపులు, కోట్ల విలువ చేసే పరికరాలు దొంగతనం జరుగు తున్నా పట్టించుకునేవారు లేరన్నారు. 2020 నుంచి బ్యాక్ వాటర్ ముంపులో ఈ పథకాలు మునిగిపోగా అప్పటి నుంచి ఇవి పని చేయకపోవడంతో మోటార్లు, పైపులు, సోలార్ బ్యాటరీలు, ధాన్యం బస్తాలు దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. ప్రభుత్వం అధికారులు జోక్యం చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేయా లని డిమాండ్‌చేశారు.

పంచాయతీ కార్యదర్శిపై డీపీవో ఆగ్రహం

లక్షెట్టిపేట రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రటరీ పనుల విషయంలో జాప్యం వహిస్తోందని జిల్లా పంచాయతీ అ ధికారి వెంకటేశ్వర్లు గురువారం ఆగ్రహం వ్యక్తం చేసారు. డీపీవో మిట్టపల్లి గ్రామాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. గ్రా మంలో పారిశుధ్య పనులు ఏమాత్రం జరగడం లేదని, ప్లాస్టిక్ కవ ర్లు వ్యర్థాలు వేరు చేయడం లేదంటూ కార్యదర్శిని మందలించా రు. ఇంటి పన్ను వసూలు నూటికి నూరు శాతం వసూలు చేసి ఆ సొమ్మును పంచాయతీ నిధిలో జమచేయాలని, రికార్డులు అప్‌డేట్ చేయాలని ఆదేశించినా నిర్లక్ష్యం వహించడంపై మండిపడ్డారు.

జేఈఈ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : జేఈఈ ఫలితాల్లో బెల్లం పల్లిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమగురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మొత్తం 39 మంది వి ద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ఇందులో నుంచి 12 మంది విద్యార్థు లు జేఈఈ అడ్వాన్స్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దూట శ్రీధర్ తెలిపా రు. గురువారం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు షేక్ సు భాన్ 88.88, శ్రీనివాస్ 80.17, సాయిరాం 78.99, షారుణ్ 76.84, రా జేందర్ 75.69, ఆదర్శ్ 75.04, అభిలాష్ 74.04, సాయికుమార్ 74.43, వెంకటేష్ 72.66లు సాధించారు. వీరిని ఫోన్ ద్వారా ఎంజెడ్‌వో అలివే లు అభినందించారు. అధ్యాపకులు వర్మ, రమేష్, రాజేష్, లక్ష్మీనా రాయణ, శోభ, రవి, రవీందర్, చంద్రశేఖర్, వామన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుల నియామకం

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్, నిజా మాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ ఎన్నికల కమిసన్‌ను నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏమైనా ఫిర్యాదులు, అభ్యర్థులు, సందేహాలుంటే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక లకు పరిశీలకులు సంజయ్‌కుమార్ (సెల్‌నెంబర్ 93984 16403), ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పరిశీలకులు బెన్‌హర్ మహేశ్ దత్ ఎక్కా (నెంబర్ 79937 44287)లో సంప్రదించాలని సూచించారు.

ఉచిత మెడికల్ క్యాంపు

గర్మిళ్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని కాలేజీ రో డ్డులో గల వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లో గురువారం ఉచిత మె డికల్ క్యాంపు నిర్వహించారు. వైద్య సిబ్బంది షుగర్, బీపీ తదితర పరీక్షలు చేసి రోగానికి సంబంధించిన మందులను అందజేశారు. మెడికల్ ఆఫీసర్ శివ ప్రతాప్ మాట్లాడుతూ సీనియర్ సిటి జన్ లు ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అ నంతరం స్పర్ష్ కుష్టు వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. ఈ వ్యాధి వస్తే చికిత్సలతో 6 నెలల నుంచి 12 నెలల్లో నయం అవుతుందని తెలిపారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సీఎంవో దీక్షిత, ఏఎస్‌ఎంలు అంజలి, సునంద, డేకేర్ సెంటర్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మహేందర్‌రాజు, రాజన్న, పోచయ్య, కృష్ణ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

గర్మిళ్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా అర్థ గణాంక శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని గురువారం మం చి ర్యాలలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రాజేదంర్‌రెడ్డి, కార్యద ర్శిగా సతీష్, కోశాధికారిగా అమరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రమే ష్, సంయుక్త కార్యదర్శిగా కోమలత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పోచ న్న, పబ్లిసిటీ సెక్రటరీగా శ్రీనివాస్, ఈసీ మెంబర్లుగా వేణుగోపాల్ రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, మూర్తి, గురువయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం

జన్నారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కలమ డుగు గ్రామంలో నర నారాయణ స్వామి 40వ వార్షికోత్సవం సంద ర్భంగా నాలుగు రోజులుగా జాతర మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నర నారాయణ స్వామి రథ మ హోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నర నారాయ ణ స్వామి ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చే పట్టారు. మండలం నుంచే కాకుండా ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజారులు నర్స య్య, గ్రామస్తులు స్వదేశ్‌కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించాలి

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠ శాలల్లో మెరుగైన విద్యనందించాలని కోరుతూ గురువారం ధర్మ స మాజ్‌పార్టీ జిల్లా నాయకులు నందిపాట రాజ్‌కుమార్ ఎంఈవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల స మగ్ర మూల్యాంకనం చేపట్టాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల సమయ పాలన, వారి పనితీరు, మధ్యాహ్న భోజనంను పర్యవేక్షించాలన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పారిశుధ్యం.. అస్తవ్యస్తం

పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. వీధుల్లో ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. చెత్త పేరుకుపోయి, డ్రైనేజీల్లో మురుగు పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో వ్యాధుల భయంతో ప్రజలు వణికిపోతున్నారు.

- గ్రామాల్లో పడకేసిన పాలన
- ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో పట్టించుకునే వారే కరువు
- రోడ్లపైనే మురుగు, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం
- దుర్గంధంతో ప్రజల అవస్థలు



రాజంపేటలో ఇళ్ల మధ్య నిలిచిన మురుగునీరు



సిర్పూర్(టి)లో పూడికతో నిండిపోయిన డ్రైనేజీ

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన అస్త వ్యస్తంగా తయారైంది. ఏడాది క్రితం పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం మండలాలతో పాటు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేకాధికారిని నియమించింది. జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఏ గ్రామంలో చూసిన పారిశుధ్య లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రోడ్లపైనే మురుగు చెత్తాచెదారం పేరుక పోతున్నాయి. పచ్చదనం-స్వచ్ఛదనం తూతూ మంత్రంగా తయారైంది. కనీస సౌకర్యాలు లేక ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన వచ్చి ఏడాది దాటినా సమస్యలు పరిష్కరానికి నోచుకోవడంలేదు.



చింతలమానేపల్లి మండలం గూడెంలో పేరుకుపోయిన చెత్తాచెదారం

● ఏడాది కాలంగా..

సర్పంచ్‌ల పదవీ కాలం ముగియ డంతో ఏడాది కాలంగా పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. పారిశుధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయక పోవడం, వీధుల్లో మురుగునీరు నిలిచి దోమలు విజృం భిస్తున్నాయి. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. వీధుల్లో చిన్న గుంత ఏర్పడిన పూడ్చేవారే కరువయ్యారు. ఎక్కడి కక్కడ చెత్త పేరుకుపోతోంది. గ్రామపంచాయతీలకు కేటాయించిన ప్రత్యేకాధికారులు ఎప్పుడో ఒకసారి వెళుతుంటే తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. ప్రత్యేకాధికారులు కేవలం సంతకాలకే పరిమిత మైనట్లుగా వస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరానికి అధికారులు చొరవ తీసుకోక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి సరైన విధంగా నిధులు మంజూరు కాకపోవడంతో కార్యదర్శులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● వెంటాడుతున్న నిధుల కొరత..

గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక పోవ డంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో నిధులు విడుదల చేయడం లేదు. దీంతో పంచాయతీలు నిధుల కొరతతో కొట్టు మిట్టాడుతున్నాయి. ఏడాది కాలంలో పంచాయ తీలకు రావాల్సిన నిధులు రాక పోవడంతో పాలన అస్తవ్యస్తంగా మారింది. ఇంటి పన్నుల వసూ ళ్లు కార్మికుల వేతనాలు క్లోరినేషన్ వీధి లైట్లు ఇతరాత్ర నిర్వహణ అంతా పన్నుల రూపంలో వచ్చిన నిధుల తోనే చెల్లించాల్సి వస్తోంది. ఇక కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చించి చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పారిశుధ్యం అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులు దృష్టి సారించి నిధులు కేటాయించాలని, చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దుర్గంధం భరించలేక పోతున్నాం..

- రేఖ, రాజంపేట



రాజంపేట కాలనీలో ఇళ్ల మధ్య మురుగునీరు పేరు కుపోయి దుర్గంధం వస్తుండడంతో భరించలేక పోతున్నాం. మురుగు కాలువలు సక్రమంగా లేకపో వడంతో నీరు నిలువ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి. నెలల తరబడి నీరు నిలువ ఉండడంతో దుర్వాసన వస్తోంది. అధికారులకు చెప్పినా పట్టించుకో వడం లేదు.

పారిశుధ్య పనులు చేపట్టాలి..

- మల్లయ్య, ఎల్కపల్లి



గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టక పోవడంతో చెత్తాచెదారం, మురికి కాలువల్లో పూడిక పేరుకుపోతున్నది. దీంతో దుర్గంధంతో ఇబ్బందులు పడాల్సి వ స్తోంది. గ్రామాల్లో సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు అధికారులు దృష్టి సారించడంలేదు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలి.

వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 100 శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పన్ను వసూళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, అధికారులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో శిక్షణ అధికారుల పర్యటన



అటవీ ప్రాంతంలో సందడి చేస్తున్న శిక్షణ అధికారులు

బెజ్జూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 37మంది సెక్షన్ అధికారులు అటవీ ప్రాంతంలో పర్యటించారు. గురువారం ఫారెస్ట్ అకాడమి అసిస్టెంట్ కోర్సు డైరెక్టర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో మండలంలోని మత్తడి స్రింగ్ ఆనకట్ట, ఇందుర్‌గాం అటవీ బీట్‌లోని రాముడు, భీముడు టేకు చెట్లను పరిశీలించారు. మండలంలో రెండు రోజుల పాటు సెక్షన్ అధికారులు పర్యటించి ఇక్కడి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటి రేంజ్ అధికారి శ్రావణ్, బీట్ అధికారి వెంకటేశం పాల్గొన్నారు.

సిర్పూరు(టి), (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ దూలపల్లి జిల్లాలో శిక్షణలో ఉన్న అటవీ శాఖ సిబ్బందికి గురువారం సిర్పూరు(టి) రేంజ్ పరిధిలోని ఇటికల్ పహాడ్ గ్రామంలో ప్రత్యేకంగా పులి కదలికలపై వారికి ఎఫ్‌ఆర్వో రాంమోహన్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి మోహన్‌రావు, బీట్ అధికారులు సంతోష్, పాల్గొన్నారు

ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న ఆదివాసీ నాయకులు

సిర్పూర్(యు), ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల మహాదేవ్ ఆలయంలో గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ కమిటీ చైర్మన్ ఆత్రం దౌలత్‌రావు, పూజారి ఆత్రం శ్రీరావ్ రాజ ఉన్నారు.

నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రైతులు నీటి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. పట్టణంలోని జన్కాపూర్ రైతువేదికలో గురువారం నీటి యాజమాన్యం, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్‌పై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలని చెప్పారు. దీని కోసం బిందు, తుంపర్ల సేద్యం వంటి వాటిని ఉపయోగించాలన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త తిరుపతి రైతులకు వివిధ పంటలలో చీడపీడల నివారణ, సస్యరక్షణ చర్యలపై వివరించారు. సమావేశంలో ఏడీఏ మిలింద్, వలంటరీ ఏవో అన్నపూర్ణ, ఏఈవోలు చిరంజీవి, వెంకటేష్, రాము, రైతులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

వాంకిడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలిగి గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు ఆరోగ్య విద్య, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, కుష్ఠు, మలేరియా, డెంగీ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా వైద్యసిబ్బంది సూచించారు. ప్రస్తుతం వేసవి ఎండలు ముదురుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో హెచ్ఈవో రవిదాస్, హెచ్‌పి భగవాన్‌దాస్, ఏఎన్ఎం పుష్ప, హెచ్‌ఎం దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన నాయకులు



ఎమ్మెల్సీని కలిసిన స్థానిక నాయకులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్‌ను గురువారం స్థానిక నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కుంభమేళా నుంచి తెచ్చిన ప్రసాదాలను ఎమ్మెల్సీకి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, ప్రముఖ వ్యాపారులు గజ్జల సురేష్, నాయకుడు సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలకు మొక్కులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పెద్దవాగు వద్ద ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద గురువారం భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు ఉదయం నుంచి వచ్చారు. జాతర కమిటీ అధ్యక్షుడు తుమ్మరమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

నేడు ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ శ్రీ అభయాంజనేయస్వామి భారీ విగ్రహ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని అలయ కమిటీ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని అలయ ప్రధాన అర్చకులు ఒజ్జల శిరీష్‌శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజ న్‌లలోని స్టేజ్-1, 2 అధికారులకు, సిబ్బందికి వేర్వేరుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను అధికారులు సమన్వయంతో పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని చెప్పారు. ప్రతీ అంశాన్ని పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకో వాలన్నారు. స్టేజ్-1 అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు స్థానాలకు నామినేషన్లను స్వీకరించడం, పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు వంటి విధులు నిర్వహిస్తారని వివరించారు. స్టేజ్-2 అధికారులు తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రి పోలింగ్ అదనపు పోలింగ్ అధికారులతో కలిసి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం ఓట్ల లెక్కింపు వంటి విధులు నిర్వహిస్తారని తెలిపారు. సమా వేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్ల, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీపీఓ భిక్షపతిగౌడ్, స్టేజ్-1, స్టేజ్-2 అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధార్ కలిగి ఉండాలి

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు వివిధ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు 36,679 మంది ఉన్నారని చెప్పారు. వీరందరికి ఆధార్ కార్డు నమోదుకు జిల్లా సంక్షేమశాఖ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమశాఖల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఐదు సంవత్సరాల పిల్లలు ఆధార్ నమోదు సేవలు ఉచితంగా పొందవచ్చన్నారు. 15 సంవత్సరాలు దాటిన వారు మానిటరింగ్, బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాలని చెప్పారు. ఆధార్ నమోదు, అప్‌డేట్ కోసం ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లలో శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. తపాలశాఖ అధికారులు ఆధార్ కార్డులు ఇంటింటికి త్వరగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీఆర్‌డీవో దత్తరాం, సీపీవో కోటయ్య, డీడబ్ల్యూవో భాస్కర్, డీడీ రమదేవి, ఈ డిస్ట్రిక్ మేనేజర్ గౌతంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గంగాపూర్ జాతర



మొక్కులు తీర్చుకునేందుకు వెళుతున్న భక్తులు

రెబ్బెన, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం గంగాపూర్ శివారులోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మూడు రోజులుగా కొనసాగుతున్న గంగాపూర్ జాతర గురువారంతో ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన జాతరలో స్వామి వారి దర్శనానికి లక్షకుపైగా భక్తులు వచ్చినట్టు అధికారులు అంచనా వేశారు. జాతర చివరి రోజు కావటంతో పరిసర ప్రాంతాల ప్రజలు జాతరకు వచ్చి పలు వస్తువులను కొనుగోలు చేశారు. ఏఎస్పీ చిత్తరంజన్ ఆలయ పరిసరాల్లో ఉండి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. రెబ్బెన సీఐ బుద్దె స్వామి రెబ్బెన నుంచి గంగాపూర్ ఆలయం వరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన వ్యాపార వర్తకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. భక్తుల సౌకర్యార్థం ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. జాతరలో హైదరాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ శ్రీవేంకటేశ్వర స్వామి చరిత్రకు సంబంధించిన పుస్తకాలను భక్తులకు ఉచితంగా అందజేశారు.



జాతరలో ప్రసాదాలను కొనుగోలు చేస్తున్న మహిళలు



జాతర నుంచి తిరిగి వెళ్తున్న భక్తులు

హక్కుల కోసం పోరాడాలి



మాలీ సంఘం నాయకులను సన్మానిస్తున్న కులస్తులు

బెజ్జూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మాలీ కులస్తులంతా ఐక్యంగా ఉంటూ హక్కుల సాధనకు పోరాటం చేయాలని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగూరి శ్యాంరావ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు గడిచినా మాలీలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురయ్యారని చెప్పారు. విద్య, ఆర్థిక, ఉపాధి రంగాల్లో వెనుకబాటుకు గురయ్యామన్నారు. మాలీలకు ఎస్టీ హోదా కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గత బీఆర్‌ఎస్ హయాంలో కేసీఆర్ మాలీలకు ఎస్టీ హోదా కల్పన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా ఎస్టీ హోదా విషయంపై స్పందించడం లేదని చెప్పారు. కేంద్రంలో ఉన్న ఎస్టీ హోదా బిల్లును తక్షణమే అమలు చేయానలి డిమాండ్ చేశారు. దీనిపై చర్యలు తీసుకోకపోతే రాబోయే ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చాటుతామని హెచ్చరించారు. అనంతరం శ్యాంరావ్‌తో పాటు టీపీసీసీ సభ్యుడు అర్షత్ హుస్సేన్‌లను మాలీ కులస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదే నాందేవ్, జిల్లా నాయకులు రామకృష్ణ, శ్రీనివాస్, అశోక్, బాబురావ్, మోహన్, శంకర్, నందయ్య, సురేష్ పాల్గన్నారు.

ముసాయిదా జాబితాలో అభ్యంతరాలు తెలియజేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

వాంకిడి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. వాంకిడి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఏమైన సవరణలు ఉంటే దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకుడు గోపినాథ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ, యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా, పోలింగ్ కేంద్రాలపై ఆయా రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో 10 ఎంపీటీసీ స్థానాలుండగా ప్రస్తుతం ఒకటి పెరిగిందని చెప్పారు. గతంలో 51 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఓటర్ల సంఖ్య పెరగడంతో 58 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో 30,462 మంది ఓటర్లు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. సమావేశంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు జీవన్, జయరాజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అమ్జద్ పాషా, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా, పోలింగ్ కేంద్రాలపై ఆయా రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. మండలంలో పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల వివరాలను నాయకులకు వివరించారు.